వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 23 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

## సీఎం నివాసంలో

# ఘనంగా రక్షాబంధన్



### రేవంత్‌కు రాఖీ కట్టిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోగల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో శనివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ సీఎంకు రాఖీలు కట్టారు. రాష్ట్రంలోని మహిళల కోసం అనేక పథకాలను రూపొందించి, అమలు చేస్తున్న సీఎంకు రాఖీలు కట్టటం తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని వారు ఈ సందర్భంగా తెలిపారు. మహిళా కమిషన్ చైర్మెన్ నేరెళ్ల శారద, వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ సుజాత, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, బీసీ కమిషన్, విద్యా కమిషన్, శిశు సంక్షేమాభివృద్ధి కమిషన్, రైతు కమిషన్‌కు చెందిన మహిళా సభ్యులు, ఇతర మహిళా నాయకులు, బ్రహ్మకుమారీస్ బంద సభ్యులు సీఎం రేవంత్‌కు రాఖీలు కట్టారు. వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.



వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 23 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగస్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-








# రాఖీ మహోత్సవం

## ప్రముఖుల శుభాకాంక్షల వెల్లువ..



- ప్రత్యేక పర్వదినం రోజు అందరికీ విషెస్: మోదీ
- అన్న చెల్లెల ప్రేమకు నమ్మకానికి ప్రతీక: అమిత్ షా, గడ్కరి
- మీ అందరికీ అన్నగా నేనున్నా: చంద్రబాబు
- మహిళాభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం: రేవంత్ రెడ్డి
- రక్షాబంధన్ తో బంధాలు మరింత బలోపేతం :కేసీఆర్

హైదరాబాద్

అన్న చెల్లెల మధ్య ఉండే ప్రేమ ఆప్యాయత నమ్మకాలకు ప్రతికగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రధానితో పాటు ఏపీ తెలంగాణ ముఖ్యమంత్రిలు ఇతర రాజకీయ ప్రముఖులు తమ సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు..

-మిగతా 3 లో



## ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర

- పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన
- బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
- మీడియా చిట్‌చాట్‌లో మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్,

ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర చేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన వచ్చిందన్నారు. ప్రజలు కూడా నేరుగా వచ్చి కలుస్తున్నారని అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తానన్నారు. ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుందని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల దిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారని తెలిపారు.

-మిగతా 3 లో

## 334 రాజకీయ పార్టీలను.. జాబితా నుంచి తొలగించిన ఈసీ

- 2019 నుంచి ఏ ఒక్క ఎన్నికల్లో పోటీ చేయని ఈ రాజకీయ పార్టీలపై ఈ నిర్ణయం
- ఈసీ వద్ద రిజిస్టర్ అయినప్పటికీ గుర్తింపులేని 334 రాజకీయ పార్టీలు
- ఈ పార్టీల కార్యాలయాలు భౌతికంగా కూడా ఎక్కడా లేవు

న్యూఢిల్లీ


దేశవ్యాప్తంగా 334 రాజకీయ పార్టీలను రిజిస్టర్ జాబితా నుంచి ఎన్నికల సంఘం (ఈసీ) తొలగించింది. 2019 నుంచి ఏ ఒక్క ఎన్నికల్లో పోటీ చేయని ఈ రాజకీయ పార్టీలపై ఈ నిర్ణయం తీసుకున్నది. ఈసీ వద్ద రిజిస్టర్ అయినప్పటికీ గుర్తింపులేని 334 రాజకీయ పార్టీలు 2019 నుంచి ఆరేళ్లలో ఏ ఒక్క ఎన్నికల్లో కూడా పోటీ చేయలేదని ఈసీ తెలిపింది. ముఖ్యమైన ఈ షరతును నెరవేర్చడంలో విఫలమైనందుకు రిజిస్టర్ అయిన 334 గుర్తింపు లేని రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు శనివారం పేర్కొంది.కాగా, గుర్తింపు లేని ఈ 334 రాజకీయ పార్టీలు దేశవ్యాప్తంగా

-మిగతా 3 లో

## ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్

### రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం

- జిల్లాల కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్ష
- ఖాళీ స్థలాలను గుర్తించాలని ఆదేశం
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,

సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గ్రామ పంచాయతీల నుంచి సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం నాడు ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్

-మిగతా 3 లో



## ఆగస్టు 15న పుతిన్ - ట్రంప్ భేటీ..

### యుద్ధానికి ఎండ్ కార్డ్ పడనుందా..!

న్యూఢిల్లీ

భారత్‌పై సుంకాల బాదుడుకు తెరతీసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ యుద్ధంపై మరోసారి దృష్టి సారించారు. సంధి కుదిర్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్న ట్రంప్.. రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ ను కలుస్తాను అని ప్రకటించారు.ఆగస్టు 15న అలస్కాలో పుతిన్‌తో భేటి అయి పలు విషయాలపై చర్చిస్తానని ట్రంప్ తెలిపారు. దాంతో, ఇరువురి మధ్య జరుగబోయే సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ట్రంప్, పుతిన్‌ల భేటీని భారత్ స్వాగతించింది. అని ట్రంప్ ప్రకటించారు. ఈ సమావేశం

-మిగతా 3 లో



## ట్యాపింగ్ చేయించలేదని ప్రమాణం చేస్తావా

- ఆలయాలు, చర్చికి, మసీదుకు ఎక్కడికైనా వెళదామా
- కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్

హైదరాబాద్,

ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ లీగల్ నోటీసులు ఇవ్వడంపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. నేను ఏం తప్పు చేప్పిన? సాక్షాత్తు మీ చెల్లెలు కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు కదా?

-మిగతా 3 లో

## ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం సుముఖత..!

- సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటు
- రూ.80,000 కోట్ల పెట్టుబడులకు ఆసక్తి
- సీఎం రేవంత్ రెడ్డితో ఎన్టీపీసీ చైర్మన్ భేటీ




హైదరాబాద్,

తెలంగాణకు ఇదో శుభకర దినంగా చెప్పాలి. పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారించిన జాతీయ శక్తి రంగంలో అగ్రగామి ఎన్టీపీసీ.. రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం.. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. తమ భవిష్యత్ ప్రణాళికలను వివరించింది. రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి

-మిగతా 3 లో

## ఆపరేషన్ సిందూర్‌లో ఐదు జెట్లను కూల్చేశాం

- ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్



ఢిల్లీ, ఆగస్టు 9

ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పాకిస్తాన్‌కు చెందిన ఐదు ఫైటర్ జెట్లను కూల్చేశామని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సాయంతో ఐదు పాకిస్తాన్ జెట్లను పేల్చిపడేశాము. ఐదు జెట్లను మాత్రమే కాకుండా.. ఓ భారీ 'ఎయిర్‌బర్నీ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్'ను కూడా కూల్చేశాము. రెండు వైమానిక స్థావరాలు ధ్వంసం చేశాం.

-మిగతా 3 లో

## వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల్లో ఉండను



మూడేళ్ల వరకే కొనసాగుతా.. ఏ పార్టీలోకి చేరును

హైదరాబాద్,

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి మల్లారెడ్డి తన రాజకీయ జీవితంపై సంచలన కామెంట్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు. తాను రాజకీయంగా బీజేపీ వైపా, తెలుగుదేశం వైపా,

-మిగతా 3 లో

## హైకోర్టు ఆదేశాలకనుగుణంగా స్థానిక ఎన్నికలు

- కావాలనే రిజర్వేషన్లపై బీజేపీ రాద్ధాంతం
- పొన్నం ప్రభాకర్




హైదరాబాద్

బీసీల రిజర్వేషన్లపై బీజేపీ పార్టీ కావాలనే రాద్ధాంతం చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదని స్పష్టంచేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు.

-మిగతా 3 లో

# భారత్ విమానాలకు గగనతలం మూసివేత..

## రెండు నెలల్లోనే పాక్‌కు రూ.400 కోట్ల నష్టం



**న్యూఢిల్లీ,-**
పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్ పై భారత్ పలు ఆంక్షలు విధించింది. అందుకు ప్రతిగా పాక్ సైతం భారత్‌ను దెబ్బతీయాలనే దురుద్దేశంతో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే ఆ నిర్ణయాల వల్ల పాక్‌కు భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది.
పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ విధించిన ఆంక్షలకు ప్రతీకారంగా భారత్ నుంచి వచ్చే విమానాలకు ఆ దేశం తన గగనతలాన్ని మూసివేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 24 నుంచి భారత విమానాలకు తన గగనతలాన్ని మూసివేసింది. ఈ నిషేధం ఇప్పటికీ ఇంకా కొనసాగుతోంది. అయితే, ఈ నిర్ణయం కారణంగా ఏప్రిల్ 24 నుంచి జూన్ 20 మధ్య పాకిస్థాన్ ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి రూ.4.10 బిలియన్ల నష్టం (భారత కరెన్సీలో రూ.410 కోట్లు) వాటిల్లింది. ఈ విషయాన్ని పాక్ రక్షణ మంత్రిత్వ శాఖ అక్కడి అసెంబ్లీలో వెల్లడించినట్లు డాన్ నివేదించింది.
పాక్ ఆంక్షల ప్రభావం రోజుకు 100 నుంచి 150 భారత్‌కు చెందిన విమానాలపై పడింది. దీని ఫలితంగా మొత్తం విమాన రాకపోకల్లో 20 శాతం తగ్గుదల నమోదైంది. దీంతో అధిక ఛార్జీల నుంచి ఆదాయం తగ్గినట్లు పాక్ మంత్రి అసెంబ్లీకి వివరించినట్లు డాన్ పేర్కొంది. ఈ నిర్ణయంతో రెండు నెలల్లోనే దాదాపు రూ.4.10 బిలయన్ల నష్టం వాటిల్లినట్లు తెలిపింది.

**పాక్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం..**
విమానాలు ఒక దేశ గగనతలం మీదుగా ప్రయాణించినప్పుడు ఆ దేశానికి 'ఓవర్‌ఫ్లైట్ ఫీజులు' చెల్లించాల్సి ఉంటుంది. పశ్చిమ దేశాలకు వెళ్లే భారత విమానాలు ఎక్కువగా పాకిస్థాన్ గగనతలాన్ని ఉపయోగిస్తుంటాయి. పాక్ గగనతలాన్ని వినియోగించుకున్నందుకు ఏటా మిలియన్ల డాలర్లు ఆ దేశానికి ఓవర్‌ఫ్లైట్ ఫీజుల కింద చెల్లిస్తుంటాయి. దీని ద్వారా పాక్‌కు ఏటా కోట్లాది డాలర్ల ఆదాయం సమకూరేది. తాజా ఆంక్షల వల్ల పాక్‌కు ఈ ఆదాయం నిలిచిపోయింది. దీని ప్రభావం పాక్ ఆర్థిక వ్యవస్థపై గణనీయంగా ఉంటుందని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు.పాకిస్థాన్ ఇలా భారత్ నుంచి వచ్చే విమానాలకు తన గగనతలాన్ని మూసివేయడం ఇదేమీ మొదటిసారి కాదు. జూలై 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. అప్పుడు దాదాపు 400 విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. ఫలితంగా పాక్ 100 మిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. ప్రస్తుత చర్యతో పాక్ మరోసారి అలాంటి నష్టాలనే ఎదుర్కోవాల్సి వచ్చింది.పలు నివేదికల ప్రకారం.. పాకిస్థాన్ గగనతలం మీదుగా ప్రయాణించే బోయింగ్ 737 విమానాలు ఓవర్‌ఫ్లైట్ ఫీజుగా దాదాపు 580 డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. పెద్ద విమానాలకు ఈ ఫీజులు ఇంకా ఎక్కువగానే ఉంటాయి. తాజా నిర్ణయంతో ఓవర్ ఫ్లైట్ ఛార్జీల ద్వారానే పాకిస్థాన్ ప్రతిరోజూ దాదాపు $ 232,000 మేర నష్టపోతోందని అంచనా. దీనికి తోడు ల్యాండింగ్, పార్కింగ్ వంటి ఇతర ఛార్జీలతో కలిపి రోజువారీ నష్టం దాదాపు $ 300,000 వరకూ ఉంటుందని అంచనా.

## ఐసీఐసీఐ మినిమం బ్యాలెన్స్ ఇక నుంచి 50 వేలు




**న్యూఢిల్లీ,-**
ఐసీఐసీఐ బ్యాంక్ ప్రతి నెలా కనీస బ్యాలెన్స్‌ను పెంచేసింది. కొత్త కస్టమర్లకు ఈ రూల్ వర్తించనున్నది. ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఇది అమలులోకి వస్తోంది. మెట్రో, అర్బన్ లొకేషన్లలో ఉన్న కస్టమర్లు.. తమ సేవింగ్స్ ఖాతాల్లో కనీస బ్యాలెన్స్‌ను 50 వేలు మెయింటేన్ చేయాల్సి ఉంటుంది. పెనాల్టీలు తప్పించుకోవాలంటే కనీస బ్యాలెన్స్ తప్పనిసరి అవుతుంది. బ్యాంక్ తన వెబ్‌సైట్‌లో ఈ తాజా సమాచారాన్ని పోస్టు చేసింది. అయితే పాత కస్టమర్లకు మాత్రం కనీస బ్యాలెన్స్ 10వేలు మాత్రమే ఉంచింది.సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఉన్న కొత్త కస్టమర్లకు.. కనీస బ్యాలెన్స్ 25వేలుగా ఫిక్స్ చేశారు. గ్రామీణ ప్రాంత కస్టమర్లకు దీన్ని 10వేలుగా నిర్ధారించారు. అయితే రూరల్ , సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఉన్న పాత కస్టమర్లకు కనీస బ్యాలెన్స్ 5వేలుగా ఉంది. కనీస బ్యాలెన్స్ మెయింటేన్ చేయని వారు ఆరు శాతం ఫైన్ కట్టాల్సి ఉంటుంది.సేవింగ్స్ ఖాతాలో మూడు సార్లు ఉచితంగా క్యాష్ డిపాజిట్ కోసం అవకాశం కల్పించారు. ఆ తర్వాత ప్రతి ట్రాన్‌జాక్షన్‌కు 150 చెల్లించాల్సి ఉంటుంది. కాంప్లిమెంటరీ క్యాష్ విత్‌డ్రాలను నెలకు మూడుసార్లు మాత్రమే చేశారు. సేవింగ్స్ అకౌంట్‌లో థార్డ్ పార్టీ క్యాష్ డిపాజిట్ ప్రతి ట్రాన్‌జాక్షన్‌కు 25వేలుగా ఫిక్స్ చేశారు.

## ఉగ్రవాదుల తో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు వీరమరణం



**న్యూఢిల్లీ,-**
జమ్ము కశ్మీర్ లో ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతోంది. తాజాగా కుల్గామ్ లో ఉగ్రవాదుల తో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు వీరమరణం పొందారు. మరో ఇద్దరు గాయపడ్డారు.పహల్గాం ఉగ్రదాడి తర్వాత కశ్మీర్ వ్యాప్తంగా ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా భద్రతా దళాలు పలు ఆపరేషన్‌లు చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో దక్షిణ కశ్మీర్ జిల్లాలోని అఖల్ వద్ద ఉన్న అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా దళాలు ఆ ప్రాంతంలో ఆగస్టు 1న ఆపరేషన్ అఖల్ పేరుతో కార్డన్ సెర్చ్ ప్రారంభించారు. ఈ ఆపరేషన్ శనివారం తొమ్మిదో రోజుకు చేరుకుంది.ఈ ఆపరేషన్‌లో భాగంగా శుక్రవారం రాత్రి జవాన్లు, ఉగ్రవాదులకు మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు గాయపడినట్లు అధికారులు తెలిపారు. మరణించిన సైనికులను లాన్స్ నాయక్ ప్రీత్‌పాల్ సింగ్, సిపాయి హర్మిందర్ సింగ్‌గా గుర్తించారు. ఈ మేరకు ఇండియన్ ఆర్మీ ఎక్స్‌లో ట్వీట్ చేసింది. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల మృతికి సంతాపం తెలియజేసింది. కాగా, ఈ ఆపరేషన్ ద్వారా ఇప్పటి వరకూ ఐదుగురికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. సుమారు 10 మంది గాయపడ్డారు.

## మహారాష్ట్రలో కూలిన శిక్షణ విమానం




**న్యూఢిల్లీ,-**
మహారాష్ట్రలోని పూణే జిల్లాలోని బారామణి విమానాశ్రయం సమీపంలో ఒక శిక్షణా విమానం కూలిపోయింది. రెడ్‌బర్డ్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్ యాజమాన్యంలోని విమానం శిక్షణా పూర్తి చేసుకున్న తర్వాత ల్యాండ్‌కు సిద్ధపడుతుండగా టైర్లలో ఒకటి దెబ్బతిన్నట్లుగా గుర్తించాడు. దీంతో పైలట్ అత్యవసరంగా ల్యాండింగ్ చేశాడు. ఆ సమయంలో ముందు చక్రం ఊడిపోయింది. విమానం రన్‌వే నుంచి పక్కకు వెళ్లిపోయింది. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని ఒక సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. పైలట్ సురక్షితంగా ఉన్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## ఆగస్టు 11న ఢిల్లీలో టెస్లా రెండో షోరూమ్ ప్రారంభం




**న్యూఢిల్లీ,-**
ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా.. ఢిల్లీలో రెండో షోరూమ్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఆగస్టు 11న ఈ కొత్త టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు కంపెనీ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్)లో, "ఢిల్లీకి వచ్చేస్తున్నాం - వేచి చూడండి" అంటూ ఒక గ్రాఫిక్‌తో కూడిన పోస్ట్‌ను టెస్లా పంచుకుంది. ఢిల్లీలోని అత్యంత ఖరీదైన ఏరోసిటీ ప్రాంతంలో ఉన్న వరల్డ్‌మార్క్ 3 కాంప్లెక్స్‌లో ఈ కొత్త షోరూమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.


## మరోసారి అమెరికాలో కాల్పుల కలకలం




**న్యూయార్క్**
మరోసారి అగ్రరాజ్యం అమెరికా లో కాల్పులు కలకలం రేపాయి. న్యూయార్క్‌లోని ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్ వద్ద ఓ దుండగుడు హఠాత్తుగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు.కాల్పుల ఘటనతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అక్కడి నుంచి పరుగులు తీశారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అనుమానితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, ఈ ఘటనలో ఇప్పటి వరకూ ఎలాంటి అభియోగాలు నమోదు చేయలేదు.

## డోపింగ్ కేసుల్లో టాప్‌లో భారత్

### రాజ్యసభలో క్రీడామంత్రి మన్సుఖ్ మాండవీయ వెల్లడి



**న్యూఢిల్లీ,-**
2024లో జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ(నాడా) డోపింగ్ కేసుల్లో భారత్ అగ్రస్థానంలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో క్రీడా మంత్రిత్వశాఖ వెల్లడించింది. భారత అథ్లెట్లు డోపింగ్ నిరోధలకు పాల్పడుతున్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసా? అని రాజ్యసభ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గఢి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రిత్వశాఖ పై విధంగా సమాధానమిచ్చింది. క్రీడల్లో డోపింగ్ ముప్పును అరికట్టడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు. 2024 ఏడాదిలో ప్రపంచ దేశాల్లోకెల్లా అత్యధికంగా 260మంది అథ్లెట్లకు పాజిటివ్ వచ్చినట్లు పేర్కొంది. గత ఏడాది మొత్తం 7,466మంది అథ్లెట్లకు పరీక్షలు నిర్వహించగా.. 260 అథ్లెట్లకు పాజిటివ్‌గా వచ్చినట్లు, ఇది 2019 నమోదైన 224 మార్క్‌ను అధిగమించినట్లు క్రీడా మంత్రిత్వశాఖ తెలిపింది. అథ్లెటిక్స్ విభాగంలో అత్యధికంగా పాజిటివ్ కేసుల సంఖ్య నమోదైనట్లు, ఇది 2023లో 61గా ఉంటే ప్రస్తుతం ఆ సంఖ్య 76కు పెరిగినట్లు ఆయన తెలిపారు. లిఫ్టింగ్ 43, రెజ్లింగ్ 29, బాక్సింగ్ 17 కేసులతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ(వాడా) నివేదిక ప్రకారం 2023లో భారతదేశంలో 213 పాజిటివ్ కేసులో నమోదయ్యాయని జూన్ నెలలో వెల్లడించింది.

## దివ్యాంగురాలిపై సామూహిక అత్యాచారం..

### వీడియో రికార్డ్ చేసి ఆమె సోదరుడికి పంపిన నిందితులు



**బెంగళూరు**
దివ్యాంగురాలైన యువతిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీనిని రికార్డ్ చేసి ఆమె సోదరుడి మొబైల్ ఫోన్‌కు పంపారు. ఆ వ్యక్తి ఫిర్యాదుతో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. కర్ణాటకలోని హసన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పెన్షన్ మొహల్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతానికి చెందిన వికలాంగ యువతిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. వీడియో రికార్డ్ చేయడంతోపాటు బాధితురాలి సోదరుడికి దానిని పంపారు. కొంతసేపటి తర్వాత ఆ వీడియో క్లిప్‌ను డిలీట్ చేశారు.కాగా, వాట్సాప్ ద్వారా వచ్చిన వీడియో క్లిప్ చూసి బాధిత యువతి సోదరుడు షాక్ అయ్యాడు. ఆధారం కోసం తన స్నేహితుడికి దానిని షేర్ చేశాడు. ఆ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితులను అబ్దుల్ అఫ్తాబ్, రజిక్ పాషా, ఉస్మాన్‌గా గుర్తించి వారిని అరెస్ట్ చేశారు.మరోవైపు దివ్యాంగురాలిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులు బాధితురాలిని, ఆమె కుటుంబాన్ని బెదిరించడానికి లేదా అవమానించడానికి వీడియో రికార్డ్ చేసి ఆమె సోదరుడికి పంపి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. అయితే ఈ సంఘటన హసన్‌లో ఉద్రిక్తతలకు దారి తీసింది. స్థానికులు నిరసన చేపట్టారు.

## చిన్నారులతో ప్రధాని మోదీ రాఖీ సెలబ్రేషన్స్..



**న్యూఢిల్లీ,**
ఆగస్టు 9.. రాఖీ పౌర్ణమి. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రాఖీ పండుగ . ఈ సందర్భంగా దేశ ప్రజలు నేడు రక్షాబంధన్‌ను వేడుకగా జరుపుకుంటున్నారు. సోదరీమణులు తమ సోదరులకు ప్రేమగా రాఖీ కట్టి తమ ప్రేమను చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రక్షా బంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఢిల్లీ పాఠశాలల విద్యార్థులు ఇవాళ ఉదయం ప్రధాని నివాసానికి వెళ్లి రాఖీలు కట్టారు. చిరునవ్వులు చిందిస్తూ.. చిన్నారులు ఎంతో ప్రేమతో మోదీకి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా చిన్నారులతో మోదీ సరదాగా ముచ్చటించారు. రాఖీలు కట్టే సమయంలో ఆ విద్యార్థినుల పేర్లు, క్లాస్ ఏంటో అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. చిన్నారులతోపాటూ బ్రహ్మకుమారీలు సైతం ప్రధానికి రాఖీ కట్టారు.

# ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్

(మొదటి తరువాయి)

మిట్టల్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచి పంపిస్తామని చెప్పారు. కలెక్టరేట్లలో ఏమైనా మంచి డిజైన్లు ఉంటే కనుక వాటిని హైదరాబాద్ కు పంపాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు ఆయన సూచించారు. గ్రామపంచాయతీ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామన్నారు. వాటి ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపించారు. అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆఫీసుకి పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై తెలంగాణ ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు సూచించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను పంపిణీ చేసింది. ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామని కలెక్టర్లకు భట్టి విక్రమార్క వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించాం. ఈ ఆగస్టు నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలోప్రభుత్వం ఉంది. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కనుక కలెక్టర్లు దీనిపై సత్వరం స్పందించి వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఏమైనా సందేహాలు ఉంటే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీలు, ని సంప్రదించాలని' కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర

(మొదటి తరువాయి)

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ పరిశీలన చేస్తోంది. కొండా మురళి వ్యవహారం త్వరలో ముగిసిపోతుంది. అనిరుద్‌రెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చారు.. వివరణ కూడా తీసుకున్నాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. బీసీల కోరిక న్యాయబద్ధమైనది. ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయి. భాజపా మిత్రపక్షాలపై 3.5 శాతం మాత్రమే ఈడీ కేసులున్నాయి. మిగిలిన 96.5 శాతం విపక్షాలపైనే ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది. అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం ముందుకు పోతుంది. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్రంగా చర్చించి ముందకు వెళ్తాం. బండి సంజయ్ ఆరోపణలు అర్థరహితంగా ఉన్నాయని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్‌ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో ధర్నాలో బీఆర్‌ఎస్ ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. బీసీ జనాభా లెక్కలు తెలుసుకునేందుకే కులగణన చేసినట్లు- తెలిపారు. ఆ తరువాతే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని చట్టం చేసిందని, చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు- చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు- తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. కులగణన మోడల్‌ను రాహుల్, ఖర్గే ప్రశంసించారని హర్షం వ్యక్తం చేశారు. ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు.

# వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల్లో ఉండను

(మొదటి తరువాయి)

బీఆర్ఎస్ పార్టీల వైపా అన్నది కాదని... తాను ఇప్పటికీ కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని క్లారిటీ ఇచ్చారు మల్లారెడ్డి. తాను ఇప్పుడు ఏ వైపునకు చూసేటట్లుగా కూడా లేనని స్పష్టం చేశారు. తనకు 73సంవత్సరాలు వచ్చాయని.. ఇంకా ఏవైపునకు చూడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తాను ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిని అయ్యానని ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటానని చెప్పుకొచ్చారు. అస్సలు తాను రాజకీయమే వద్దనుకుంటున్నానని తెలిపారు. ప్రజలకు సేవ చేసి మంచి కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని అనుకుంటున్నానని మల్లారెడ్డి పేర్కొన్నారు.

## హైకోర్టు ఆదేశాలకనుగుణంగా స్థానిక ఎన్నికలు

(మొదటి తరువాయి)



ఈ సందర్భంగా సీతక్కకు మంత్రి పొన్నం చీరను బహూకరించారు. సీతక్క నుంచి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సీతక్కకు పొన్నం ప్రభాకర్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాఖీ పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీ కట్టారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుకి మంథని నియోజకవర్గ మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# రాఖీ మహోత్సవం

(మొదటి తరువాయి)

ప్రత్యేక పర్వదినం: ప్రధాని మోదీ

సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు"ఈ ప్రత్యేకమైన రాఖీ పండుగ సందర్భంగా అందరికీ నా శుభాకాంక్షలు అని పోస్ట్ చేశారు.

**విడదీయరాని ప్రేమ ,విశ్వాసం: అమిత్ షా**

సోదర సోదరీమణుల మధ్య ఉండే విడదీయరాని ప్రేమ, విశ్వాసం, రక్షణ అనే బంధానికి అంకితమైన పవిత్రమైన పండుగ "రక్షాబంధన్"ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాన్ని ఉత్సాహాన్ని నింపాలని భగవంతుని ప్రార్థిస్తున్నా అని అమీషా తెలిపారు.

**మీ కోసం నేనున్నా: చంద్రబాబు**

అన్నాచెల్లెళ్ల అనుబంధం వ్యక్తం చేస్తూ నీకోసం నేనున్నా అనే భరోసా కల్పించే శుభ సందర్భమే రాఖీ పర్వదినమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అందుకే రాఖీ పౌర్ణమి మనందరికీ ప్రత్యేకమని అన్నారు. మీ అందరికీ అన్నగా... మీకు రక్షణ కల్పించే, మీ జీవితాల్లో వెలుగులు నింపి బాధ్యత నాది అని ఆడబిడ్డలకు భరోసా ఇచ్చారు.. మహిళల కోసం అహర్నిశలు పనిచేస్తానని హామీ ఇచ్చారు..

**మహిళాభ్యున్నతే లక్ష్యం: రేవంత్ రెడ్డి**

ప్రేమ ఆప్యాయలతో అన్నాచెల్లెళ్ల . అక్క తమ్ముళ్ల బంధం మరింత బలపడాలని కోరుకుంటూ, పవిత్ర రాఖీ పౌర్ణమి సందర్భంగా ముగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ శుభ దినం రోజున అందరి ఇళ్లల్లో ఆనందం, ఆరోగ్యం తో గడపాలని ఆకాంక్షించారు.. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో మహిళాభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు , పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు,

**రక్షాబంధన్ తో అన్నచెల్లెళ్ల అనుబంధం బలోపేతం: కెసిఆర్**

అన్నాచెల్లెళ్ల అక్క తమ్ముళ్ల నడుమ అనురాగం బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా ప్రజలందరికీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. రక్షాబంధన్ పండుగ సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, నిబద్ధతకు చిహ్నం అని పేర్కొన్నారు. శ్రావణ మాస పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగ, అన్న చెల్లెల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు

# 334 రాజకీయ పార్టీలను.. జాబితా నుంచి తొలగించిన ఈసీ

(మొదటి తరువాయి)

వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవని ఈసీ తెలిపింది. అయితే జాబితా నుంచి తొలగించిన ఈ పార్టీల కార్యాలయాలు భౌతికంగా కూడా ఎక్కడా లేవని పేర్కొంది. మొత్తం 2,854 నమోదిత గుర్తింపు లేని రాజకీయ పార్టీల్లో 334 పార్టీల తొలగింపు తర్వాత 2,520 రాజకీయ పార్టీలు రిజిస్టర్ జాబితాలో ఉన్నట్లు ఈసీ వివరించింది. ప్రస్తుతం ఆరు జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర పార్టీలు ఉన్నాయని వెల్లడించింది.

# ఆగస్టు 15న పుతిన్ - ట్రంప్ భేటీ..

(మొదటి తరువాయి)

తర్వాత ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకడంపై స్పష్టత రానుందని ఇండియా భావిస్తోంది.అమెరికా, రష్యాల మధ్య అవగాహన కుదిరినందుకు సంతోషిస్తున్నాం. ఇరుదేశాధినేతలు ఆగస్టు 15న అలస్కాలో భేటి కావడాన్ని స్వాగతిస్తున్నాం. ఈ సమావేశంతో నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పడనుందని ఆశిస్తున్నాం. రష్యా, ఉక్రెయిన్ శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ పలు సందర్భాల్లో ప్రస్తావించారు. అని శనివారం భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ట్రంప్, పుతిన్ భేటి అనంతరం రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య భూభాగాల తరలింపు ఉండే అవకాశముందని సమాచారం.

# ఆపరేషన్ సిందూర్‌లో ఐదు జెట్లను కూల్చేశాం

(మొదటి తరువాయి)

మే 9, 10 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. మే 9వ తేదీ రాత్రి ఎక్కువగా పాక్ ఉగ్ర శిబిరాలపై దాడులు చేశాం. డ్రోన్, ఎస్ 400 గగనతల రక్షణ వ్యవస్థ బాగా పనిచేసింది. వారి యుద్ధ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నాం. వాటిని ఎంతో సమర్థవంతంగా కూల్చిపడేశాం. ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌కు స్పష్టమైన సందేశమిచ్చాం' అని ఆయన అన్నారు. కాగా, ఏప్రిల్ 22వ తేదీన జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. అమాయక పర్యాటకులను కాల్చి చంపారు. 26 మందిని బలి తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు చేసింది. దీంతో 100 మంది ఉగ్రవాదులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఉగ్రవాదులు పెద్ద సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకోవటంతో పాక్ తట్టుకోలేకపోయింది. యుద్ధానికి దిగింది. యుద్ధంలో భారీ ఎత్తున నష్టపోయింది. చివరకు తోకముడిచింది.

# ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం సుముఖత..!

(మొదటి తరువాయి)

పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ వెల్లడించింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్.. నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్ల ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతో ఉపాధి అవకాశాల సృష్టించడం.. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు. రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు.పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా మద్దతు ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# ట్యాపింగ్ చేయించలేదని ప్రమాణం చేస్తావా

(మొదటి తరువాయి)

ఆమెకు లీగల్ నోటీసులిస్తారా? రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశారని చెప్పారు కదా? ఆ విషయం కోర్టు ముందుంది. ఆయనకు నోటీసులిస్తావా? అసలు నోటీసులు ఇవ్వాలనుకుంటే కేసీఆర్, ఆయన కొడుకు ఎప్పటికీ జైల్లోనే ఉంటారని అన్నారు. వాళ్ల తిట్టని తిట్లు లేవు. మాట్లాడని బూతుల్లేవు. చేయని తప్పులు లేవు. జరపని అవినీతి లేదు... నోటీసులిస్తే.. ఏం చేయాలో తనకు తెలుసని బండి సంజయ్ అన్నారు.ఒక రాజకీయ నాయకుడివై ఉండి నేరుగా ఎదుర్కొనే దమ్ములేక చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి లీగల్ నోటీసులతో బెదిరించాలనుకోవడం అంతకంటే మూర?త్వం లేదని విమర్శించారు. ఆ నోటీసులకు భయపడే వ్యక్తిత్వం నాది. అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లో రాలేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసి జైలుకు పోయి వచ్చినోడినని గుర్తు చేశారు. ఏ గుడికి అంటే ఆ గుడికి నా కుటుంబంతో సహా వస్తా... నువ్వు కూడా నీ భార్యా, పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వస్తావా? వచ్చి ఫోన్ ట్యాపింగ్ తో నాకు సంబంధం లేదు? అని ప్రమాణం చేయిస్తావా?... నువ్వు ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు నేను, నా కుటుంబ సభ్యులంతా ప్రమాణం చేస్తాం. నీకు ఆలయంపై నమ్మకం లేదంటే మసీదు, చర్చికైనా వెళదాం. ప్రమాణానికి సిద్ధమా? నా సవాల్ కు స్పందించాలని కోరుతున్నానన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలి. ఎందుకంటే ఆనాడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుసహా అందరి ఫోన్లను ట్యాప్ చేశారు. అయినా మీరు ఇంకా ఎట్లా బీఆర్ఎస్ లో ఉంటున్నారో అర్థం కావడం లేదన్నారు.ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరిపించాలనే విషయంలో మాకు స్పష్టత ఉంది. ఎందుకంటే సిట్ పరిమితి చాలా తక్కువ. ఎందుకంటే మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ ప్రముఖుల, సినీ తారల, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఫోన్ నెంబర్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ చేసి వసూళ్లకు పాల్పడ్డారు. ఆ డబ్బుల లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే.. ఈడీ మాత్రమే విచారణ చేస్తేనే అది సాధ్యమవుతుంది. అట్లాగే టెలికం రెగ్యులేటరీ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించింది. ఇది పూర్తిగా కేంద్ర పరిధిలోని అంశం... ఎస్ఐబీ చీఫ్ గా ప్రభాకర్ రావును నియమించడం కేంద్ర హోంశాఖ నిబంధనలకు విరుద్ధం. ఎందుకంటే ఎస్ఐబీ చీఫ్ గా నియమితులైన వ్యక్తి ఐజీ స్థాయి అధికారి అయి ఉండాలి. కానీ ప్రభాకర్ రావు అప్పటికే రిటైర్డ్ అయ్యారని గుర్తు చేశారు. ప్రభాకర్ రావు ఐజీగా కొనసాగుతున్నారని కేంద్ర హోంశాఖకు కేసీఆర్ తప్పుడు సమాచారమిచ్చి ఎస్ఐబీ చీఫ్ గా నియమించారు. అట్లాగే జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ పోలీసులు ఆధారాలతోసహా వెల్లడించారు. జడ్జీలకు నోటీసులిచ్చి పిలిచి స్టేట్ మెంట్ రికార్డ్ చేసే అధికారం సిట్ కు ఉందా? అది జరిగే పనికాదు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రుల ఫోన్లను కూడా గత ప్రభుత్వం ట్యాప్ చేసింది. ఆ ఆధారాలు సిట్ వద్ద ఉన్నాయన్నారు. భార్యభార్తల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన నీచులు మీరు. అసలు ఎస్ఐబీ దేని కోసం పనిచేయాలి? మావోయిస్టుల కదలికల కోసం పనిచేయాలి కదా? ఎంతో మంది ఎస్ఐబీ అధికారులు మావోయిస్టుల చేతిలో బలయ్యారని తెలియదా? అని ప్రశ్నించారు. సిట్ అధికారులపై మాకు నమ్మకం ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం లేదు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లు, ఫార్ములా ఈ రేసుసహా అనేక కేసుల్లో విచారణ పేరుతో జాప్యం చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కల్వకుంట్ల కవితకు కూడా నోటీసులిచ్చి విచారణ జరపాలని కోరుతున్నానన్నారు.

## సంపాదకీయం

# ట్రంప్ వృషభ వీరంగాలు

భారత్ ఒకప్పుడు విదేశీ వాణిజ్యానికి సుముఖంగా ఉండేది కాదు. ముఖ్యంగా దిగుమతులను వ్యతిరేకించేది. సహచర అలీనోద్యమ దేశాలతోనైనా, తోటి వర్ధమాన దేశాలతోనైనా అదే వైఖరితో వ్యవహరించేది. వాణిజ్యం, విదేశీ పెట్టుబడుల విషయంలో అన్య దేశాలతో వ్యవహరించడంలో అత్యంత అప్రమత్తంగా ఉండేది. వాణిజ్య భారతావని తలుపులు పూర్తిగా మూసివేశాం. నాలుగు దశాబ్దాల పాటు వాటిని తిరిగి తెరువనే లేదు. పైగా ఎగుమతి దిగుమతులకు భయంకరమైన నిబంధనలు నిర్దేశించాం. అవును, ప్రతి ఎగుమతికీ, ప్రతి దిగుమతికీ లైసెన్స్‌లు, పర్మిట్‌లు తప్పనిసరి. మన దిగుమతులలో అత్యధికం, ఎగుమతులలో కొన్ని ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేషన్ల ద్వారా విధిగా జరుగుతుండేవి. 'చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్' అనే అధికారి ఒకరు మనకు ఉండేవారు. ఆయన కింద ఒక విస్తృత అధికార గణం ఉండేది. వారు దేశవ్యాప్తంగా ఉండేవారు. ఈ అధికార గణం చేసే ఏకైక పని దిగుమతులు, ఎగుమతులకు లైసెన్స్‌లు జారీ చేయడమే! అదొక లాభసాటి వ్యవహారం. ఎవరూ ఎప్పుడూ ఒక ప్రశ్న అడిగిన పాపానికి పోలేదు: 'మంచిదే, దిగుమతులను నియంత్రించే అధికారి ఒకరు ఉండడాన్ని అర్థం చేసుకుంటున్నాం, అయితే ఎగుమతులను నియంత్రించే అధికారి ఎందుకు ఉన్నారు?'. ప్రశ్న స్పష్టమే. సమాధానమే లేదు. ఈ విధానం ఎగుమతులను పెంపొందించలేదు. ఎగుమతుల ఆధారిత తయారీ పరిశ్రమల రంగాన్ని అభివృద్ధిపరచలేదు. విదేశీ మారకద్రవ్య నిల్వలను సమృద్ధం చేయలేదు. ఇదిలా ఉండగా భారత్‌తో సమస్థాయి ఆర్థిక వ్యవస్థలు ఉన్న దేశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానమయ్యే బహిరంగ ఆర్థిక వ్యవస్థ (ఓపెన్ ఎకానమీ)ను అభివృద్ధిపరచుకోవడానికి సంకల్పించాయి. స్వేచ్ఛా వాణిజ్యాన్ని అనుమతించి సుసంపన్నమయ్యాయి.అనేక కారణాల వల్ల భారత ఆర్థిక వ్యవస్థ 1990%-%91లో సంక్షోభం అంచుకు చేరింది. ఆర్థిక సంస్కరణలను అమలుపరచడం భారత ప్రభుత్వానికి అనివార్యమయింది. వాణిజ్య, పారిశ్రామిక విధానాలలో మౌలిక మార్పులతో ఆర్థిక క్రమశిక్షణకు అగ్ర ప్రాధాన్యమివ్వడం ద్వారా భారత్ ఆ సంక్షోభం నుంచి గట్టెక్కింది. అభివృద్ధిపథంలోకి ప్రవేశించి వడివడిగా ముందుకు సాగింది. సుంకాలు తగ్గించాం (సగటు సుంకాన్ని 2013లో 12 శాతానికి తీసుకువచ్చాం), సుంకాలేతర అవరోధాలను తొలగించాం. 'సుంకాలు, వాణిజ్య సాధారణ ఒప్పందం' (జనరల్ అగ్రిమెంట్ ఆన్ టారిఫ్స్ అండ్ ట్రేడ్)పై సంతకం చేసి ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటీఓ)లో సభ్య దేశంగా చేరాం. వివిధ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఆర్థిక వ్యవస్థ అనేది ఎటువంటి ప్రతిబంధకాలు లేకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానమై ఉండే బహిరంగ ఆర్థిక వ్యవస్థగా ఉండాలనే యథార్థాన్ని భారతీయులు అంగీకరించారని ఆత్మవిశ్వాసంతో చెప్పగలం.దిగ్భ్రాంతికరమైన విషయమేమిటంటే అభివృద్ధి చెందుతున్న దేశాలు బహిరంగ ఆర్థిక వ్యవస్థలుగా మార్పు చెందుతుండగా స్వేచ్ఛా వాణిజ్యానికి ఆద్యులు అయిన అభివృద్ధి చెందిన దేశాలు తమ ఆర్థిక వ్యవస్థల 'సంరక్షణ' విధానాలకు మళ్లాయి. ఈ విషయంలో అమెరికా పథనిర్దేశం చేసింది. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో ఆ దేశం ఈ విషయంలో మరింత ముందంజ వేసింది. తాత్కాలిక సంక్షోభాన్ని నివారించేందుకు 'సంరక్షణ' చర్యలు చేపట్టడాన్ని అర్థం చేసుకోవచ్చు. అయితే 'సంరక్షణవాదం'ను అధికారిక ఆర్థిక విధానంగా మార్చుకోవడాన్ని ఎలా చూడాలి? భారీ సుంకాలు విధించడమే ట్రంప్ అభిమతం. అందుకు ఆయన ఎవరికీ ఎటువంటి సంజాయిషీ ఇవ్వరు. అపారదర్శక టారిఫేతర చర్యలకు పూర్తిగా అనుకూలుడు. అంతేనా? దిగుమతులను ఆయనెంతగానో నిరుత్సాహపరుస్తున్నారు, పనిగట్టుకుని ప్రతి దేశంతో వాణిజ్య సమతౌల్యతను సాధించేందుకు ఆరాటపడుతున్నారు. అమెరికన్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను అమెరికాలోనే నెలకొల్పుకోవాలి, అమెరికాయేతర దేశాలలో వాటిని నిర్వహించకూడదని ఆంక్షలు విధిస్తున్నారు. తన ఆకాంక్షలను తాను విధించే సుంకాలు నెరవేరుస్తాయని ట్రంప్ విశ్వసిస్తున్నారు. అమెరికన్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను మళ్లీ స్వదేశానికి తీసుకురావాల్సిందేనని ట్రంప్ గట్టిగా వాదిస్తున్నారు. అలా 'దేశభక్తి' చూపని కంపెనీలు అనేక ఆంక్షల నెదుర్కోవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. 'ఇది చేయడం కంటే చెప్పడం తేలిక 'అని హార్వర్డ్ బిజినెస్ రివ్యూ వ్యాఖ్యానించింది, లేదు, నిరసించింది. 'ఒక వస్తువును ఉత్పత్తి చేయడంలో అనేక ప్రక్రియలు ఉంటాయని, వాటన్నిటినీ ఒకే కంపెనీ చేయగలగడం సాంకేతికతలు సంక్లిష్టమైపోయిన ప్రస్తుత కాలంలో అసాధ్యమని, అందుకు అవసరమైన నైపుణ్యాలను ఒకే ఒక్క ప్రదేశంలో సమీకరించడం అంతకంటే అసాధ్యమని' ఆ పత్రిక నిష్కర్షగా చెప్పింది. 21వ శతాబ్ది వస్తూత్పత్తి కార్యకలాపాల సంక్లిష్టతలపై ట్రంప్‌కు ప్రాథమిక అవగాహన కూడా లేదని, ఆయన కాలానికి అనుగుణమైన అధునాతన ఆలోచనలు ఉన్న వ్యక్తి కానేకాదని' అర్థశాస్త్ర విజ్ఞుడు ఒకరు విమర్శించారు. తన లక్ష్యాల సాధనకు సుంకాలను ఆయుధాలుగా ట్రంప్ ఉపయోగించుకుంటున్నారు. తనతో ఏకీభవించి తన షరతులకు అంగీకరించిన ఆస్ట్రేలియా, ఇండోనేసియా, జపాన్, దక్షిణ కొరియా ప్రయోజనాలకు అనుకూలంగాను, తనతో విభేదించిన కెనడా, ఫ్రాన్స్, బ్రిటన్, బ్రెజిల్ ప్రయోజనాలకు ప్రతికూలంగాను ఆయన నిర్ణయాలు తీసుకున్నారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు జరిమానాతో సహా భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారు. ట్రంప్ సుంకాలపై ఆవశ్యక చర్యలు చేపడతామని న్యూఢిల్లీ ప్రతిస్పందించింది. భారత్ లోబడదు, మోకరిల్లదు అనేది స్పష్టం. ధిక్కరించాల్సిన అవసరం కూడా భారత్‌కు లేదు చర్చల ప్రక్రియ ఎంత సుదీర్ఘమూ, బాధాకరమైనా సుంకాలపై సంప్రతింపులకు మనం మన సుముఖతను స్పష్టంగా ప్రకటించాలి. ట్రంప్ తన సుంకాల విధానంపై పునరాలోచన చేసేలా ఆర్థిక సూత్రాలు ఆయనను బలవంతం చేస్తాయి, సందేహం లేదు. అమెరికా ప్రజలు నిత్యం వినియోగించుకునే వందలాది వస్తువులు, సేవలపై అధిక సుంకాలతో ధరలు పెరుగుతాయి. ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతుంది.

# రష్యా ఉప ప్రధానితో అజిత్ దోవల్ భేటీ..

**మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు**



**న్యూఢిల్లీ,--ప్రజా స్వేచ్ఛ**

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యా పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన దోవల్.. తాజాగా ఆ దేశ ఉప ప్రధాని డెనిస్ మంతురోవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు రష్యా రాయబార కార్యాలయం ప్రకటించింది. పౌర విమానాల తయారీ, రసాయన పరిశ్రమ సహా ఇతర వ్యూహాత్మక రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టుల పురోగతిని ఇరుపక్షాలు సమీక్షించినట్లు పేర్కొంది. కాగా, ఈనెల 7న పుతిన్‌తో దోవల్ భేటీ అయిన విషయం తెలిసిందే. క్రెమ్లిన్ వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో రష్యా భద్రతామండలి సెక్రటరీ సెర్గీ షోయిగు, క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషకోవ్ పాల్గొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లతో భారత్‌పై అమెరికా అధిక సుంకాలు వధించిన వేళ దోవల్ మాస్కో పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

**పుతిన్‌తో మోదీ ఫోన్ సంభాషణ..**

మరోవైపు రష్యా అధినేత పుతిన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో స్వదేశంలో భారత్, రష్యా 23వ వార్షిక సమావేశం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన మోడీ.. ఉక్రెయిన్ యుద్ధం పురోగతి విషయమై రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. 'స్నేహితుడు పుతిన్‌తో సంభాషణ సమగ్రంగా, ఉపయుక్తంగా సాగింది. ఉక్రెయిన్ యుద్ధం తాజా అప్‌డేట్స్ విషయంలో ఆయనకు ఫోన్‌లోనే ధన్యవాదాలు తెలియజేశాను. భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా ఇద్దరం చర్చించాం. అంతేకాదు రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే విషయంలో కట్టుబడి ఉన్నామని పుతిన్‌తో చెప్పాను. ఈ ఏడాది చివర్లో పుతిన్‌ను భారత్‌కు ఆహ్వానించనున్నాను' అని మోడీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మరోసారి భారత్ తటస్థ వైఖరిని మోడీ స్పష్టం చేశారు. ఇరు దేశాధినేతలు చర్చించుకొని.. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

**ఏడాది చివరిలో భారత్‌కు పుతిన్**

పుతిన్ ఈ ఏడాది చివరిలో భారత్‌ను సందర్శించనున్నారు. ప్రస్తుతం ఆయన పర్యటన తేదీలను ఖరారు చేస్తున్నట్లు మాస్కో పర్యటనలో ఉన్న భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ గురువారం వెల్లడించారు. రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయ్‌గుతో సమావేశమైన ధోవల్ త్వరలో జరగనున్న పుతిన్ భారత పర్యటనపై భారత ప్రభుత్వం ఎంతో ఆసక్తిగా, ఆనందంగా ఉందని చెప్పారు.

# గాజాను స్వాధీనం చేసుకోవట్లేదు..

**హమాస్ నుంచి విముక్తి ప్రసాదిస్తున్నాం**
**ఇజ్రాయెల్ ప్రధాని**



**న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ**

హమాస్‌తో జరుగుతున్న పోరును మరింత తీవ్రతరం చేసి గాజా ను స్వాధీనం చేసుకోవాలన్న ప్రణాళికకు ఇజ్రాయెల్ సెక్యూరిటీ క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. హమాస్‌ను ఓడించడానికి గాజాను స్వాధీనం చేసుకోవాలన్న ప్రధాని ప్రతిపాదనను మంత్రివర్గం గురువారం ఆమోదించింది. అయితే, ఇజ్రాయెల్ నిర్ణయంపై వివిధ వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకతవ్యక్తమైంది. దీంతో తన నిర్ణయంపై నెతన్యాహు వివరణ ఇచ్చారు. గాజా నగరానికి సంబంధించిన తన ప్రణాళికను వివరిస్తూ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. తాము గాజాను ఆక్రమించుకోవడం లేదని.. హమాస్ నుంచి విముక్తి ప్రసాదించనున్నట్లు స్పష్టం చేశారు.మేము గాజాను ఆక్రమించుకోవడం లేదు. హమాస్ నియంత్రణ నుంచి విముక్తి ప్రసాదించనున్నాం. భవిష్యత్తులో అక్కడ ఎలాంటి సైనిక కార్యకలాపాలు జరగకుండా చేయడమే మా ప్రణాళికలో భాగం. శాంతియుత పౌర పరిపాలనను నెలకొల్పడానికి కట్టుబడి ఉన్నాం. పాలస్తీనా, హమాస్ సహా ఇతర ఉగ్రవాద సంస్థలతో కూడిన పరిపాలన ఆ ప్రాంతంలో ఉండదు. ఈ చర్య హమాస్ చెరలో బందీలుగా ఉన్న పౌరులను విడిపించడంలో దోహదపడుతుంది. అలాగే భవిష్యత్తులో గాజా నుంచి ఇజ్రాయెల్‌కు ఎటువంటి భద్రతా ముప్పు రాకుండా చేస్తుంది' అని నెతన్యాహు ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్టు వైరల్ అవుతోంది.హమాస్‌తో 22 నెలలుగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు ఐదు అంశాలతో కూడిన ప్రత్యేక ప్రణాళికను ఇజ్రాయెల్ భద్రతా మంత్రివర్గం గురువారం ఆమోదించింది. అయితే, ఈ నిర్ణయాన్ని ప్రపంచ దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. బ్రిటన్, చైనా, సౌదీ అరేబియా, ఆస్ట్రేలియా, బెల్జియం వంటి అనేక దేశాలు టెల్‌అవీవ్ నిర్ణయాన్ని ఖండించాయి. టెల్‌అవీవ్‌కు యుద్ధ సామగ్రి సరఫరా చేయబోమని జర్మనీ స్పష్టం చేసింది. దీంతో నెతన్యాహు పైవిధంగా స్పందించారు. గాజాపై తన నిర్ణయాన్ని స్పష్టం చేశారు.

# గేట్ వే ఆఫ్ హైదరాబాద్





- గాంధీ సరోవర్ వద్ద ఓఆర్ఆర్‌పై నిర్మాణం
- బహుళ ప్రయోజనాలతో మూసీ పునరుజ్జీవం
- సీఎం రేవంత్ ఆదేశం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ**

హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియాలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌ను బహుళ ప్రయోజనాలుండేలా అత్యంత అధునాతనంగా నిర్మించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను అదేశించారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖద్వారం గా హిమాయత్‌సాగర్ గాంధీ సరోవర్ దగ్గర ఓఆర్ఆర్‌పై 'గేట్ వే అఫ్ హైదరాబాద్' నిర్మించాలని సూచించారు. ఓఆర్ఆర్‌కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివద్ధి చేసి మరోవైపున బాపూఘాట్ వైపు భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని చెప్పారు. అందుకు తగినవిధంగా డిజైన్లు రూపొందించాలని సీఎం అదేశించారు. ఓఆర్ఆర్‌కు ఒక వైపున ఉండే ఎకో థీమ్ పార్క్.. మరో వైపున నిర్మించే ఐకానిక్ టవర్‌కు చేరుకునేందుకు ప్రయాణా లకు వీలుగా ఎలివేటెడ్ గేట్ వే నిర్మించి దాన్ని 'గేట్ వే అఫ్ హైదరాబాద'గా డిజైన్ చేయాలని సూచించారు. బాపూఘాట్ చుట్టూ ఉన్న ఏరియాను వరల్డ్ క్లాస్‌జోన్‌గా అందరిని ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని చెప్పారు. హిమాయత్‌సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్డు నుంచి అత్తాపూర్‌వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించాలనీ, గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్‌లా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా గాంధీ సరోవర్‌కు చేరుకునేలా ఈ కనెక్టివిటీ ఉండాలన్నారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ పరిస్థితులను బట్టి ప్రపంచంలోనే అత్యంత ఎత్తుగా నిర్మించాలని చెప్పారు.

**తాగునీటితోపాటు..**

తాగునీటితోపాటు వరదనీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ఉండాలనీ, వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్ట్ నమూనాలు పరిశీలించాలని సీఎం చెప్పారు. ఉస్మాన్‌సాగర్ హిమాయత్‌సాగర్ తాగునీటిని హైదరాబాద్ నగర అవసరాలు తీర్చేందుకు మరింత సమర్థంగా వినియోగించుకునేలా ప్లానింగ్ చేయాలన్నారు. స్థలం వథా కాకుండా మూసీ పరివాహక ప్రాంతం ఇరువైపులా అండర్‌గ్రౌండ్‌లో భారీగా వాటర్ స్టోరేజీ సంపు నిర్మించే సదుపాయాలు, అక్కడి నుంచి వాటర్ ట్రాన్స్‌పోర్ట్ జరిగేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గాంధీసరోవర్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివద్ధి చేసే పనులకు వాటర్‌ఫ్లో స్టడీస్ పక్కాగా చేసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల వేగం పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను అదేశించారు.

# సీఎం నివాసంలో ఘనంగా రక్షాబంధన్

## రేవంత్‌కు రాఖీ కట్టిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ






**హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ**

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోగల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో శనివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ సీఎంకు రాఖీలు కట్టారు. రాష్ట్రంలోని మహిళల కోసం అనేక పథకాలను రూపొందించి, అమలు చేస్తున్న సీఎంకు రాఖీలు కట్టటం తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని వారు ఈ సందర్భంగా తెలిపారు. మహిళా కమిషన్ చైర్మెన్ నేరెళ్ల శారద, వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ సుజాత, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, బీసీ కమిషన్, విద్యా కమిషన్, శిశు సంక్షేమాభివృద్ధి కమిషన్, రైతు కమిషన్‌కు చెందిన మహిళా సభ్యులు, ఇతర మహిళా నాయకులు, బ్రహ్మకుమారీస్ బంద సభ్యులు సీఎం రేవంత్‌కు రాఖీలు కట్టారు. వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**-ప్రజా స్వేచ్ఛ కామారెడ్డి/బీబీపేట్‌బీఆగష్టు9,**

సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతల కు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను మండలంలో ప్రజలంతా శనివారం రోజున ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. ప్రతీ ఇంట్లో సోదరి మణులు తమ సోదరులకు రాఖీలు కట్టి అప్యాయతను చాటారు. యువతులు, మహిళల సందడితో ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ నివాసంలో సోదరీమణులు నాగరాజ్ గౌడ్ కు రాఖీ లు కట్టి స్వీట్లు తినిపించారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ను పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వంఆమోదించాలి.


### రాష్ట్రప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ..



**-ప్రజా స్వేచ్ఛ కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ను పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ఆమోదింప చేయాలి అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కామారెడ్డి , బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న నేపథ్యంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లును వెంటనే పార్లమెంట్లో పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ సభ్యులు ఆమోదించి ప్రజల కోరిక తీర్చాలని దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ విలేకరుల సమావేశంలో శనివారం తెలిపారుతెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ను పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ఆమోదింప చేయాలి అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కామారెడ్డి , బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న నేపథ్యంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లును వెంటనే పార్లమెంట్లో పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ సభ్యులు ఆమోదించి ప్రజల కోరిక తీర్చాలని దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ విలేకరుల సమావేశంలో శనివారం తెలిపారు ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అబ్రబోయిన స్వామి, సీతారాం మధు , నల్లపు శ్రీనివాస్, షమ్మీ, అబ్రబోయినా రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమానురాగాలతోఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**గణపురం - -ప్రజా స్వేచ్ఛ**

అన్నాచెల్లెళ్ల అనుబంధాలకు ప్రతికైనా రక్షాబంధన్ వేడుకలు మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అన్నా చెల్లెలు రక్షాబంధన్ వేడుకలను కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సవాలతో జరుపుకొని రాఖీలు కట్టించుకున్నారు ఆడపడుచులు తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చి కుటుంబ సభ్యుల మధ్య సందడి చేశారు. సోదరులకు రాఖీలు కట్టిన అనంతరం ఆశీర్వాదాలు దీవెనలు అందించి స్వీట్లు తినిపించి ఇరు కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా ఆడపడుచులతో గ్రామాలన్నీ సందడిగా మారాయి.

## కార్తీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**తెనాలి.- -ప్రజా స్వేచ్ఛ**

కార్తీక్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యరగళ్ళ పోతురాజు లలిత పెళ్లిరోజు సందర్భంగా కటేవరం కాలవకట్ట వెంబడి నివసిస్తున్న అనాథ పిల్లలకు, నిరాశ్రాయులకు 70 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ నందూరి కార్తీక్ మాట్లాడుతూ,కొల్లూరు ఈనాడు గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ అధినేత యరగళ్ళ పోతురాజు లలిత పెళ్లిరోజు సందర్భంగా వారి సహకారంతో చిన్న పిల్లలకు, వృద్ధులకు అన్నదానం చేయడం చాలా గొప్ప ఆలోచనఅని ఈ కార్యక్రమానికి సహకారం అందించిన పోతురాజు లలిత లకు పెళ్లిరోజు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మురాల వాసుదేవ్ గౌడ్, ఉయ్యూరి కిరణ్ బాబు, ఏమినేని నాగవేణి, ఏమినేని శ్రీనివాసరావు,లుక్కా సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**మహబూబాబాద్.,-ప్రజా స్వేచ్ఛ**

శనివారం యూత్ కాంగ్రెస్‌ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేసముద్రం అంబేద్కర్ సెంటర్లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్,ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిఘనంగా నిర్వహించడంజరిగిందిఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చరణ్, మహబూబాబాద్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మహబూబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ మిట్ట గడుపుల యాకూబ్, మండల యూత్ ఉపాధ్యక్షులు సమీర్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి కాసు సతీష్ , మండల యువజన నాయకులు కొండేటి కళాధర్, హరికృష్ణ, అభి, దినేష్, సందీప్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి

### ఎమ్మెల్యే జూలకంటి పిలుపు

**మాచర్ల.- -ప్రజా స్వేచ్ఛ**

అన్నదాత సుఖీభవ పథకాన్ని సమగ్రంగా అమలుపర్చి నిధులు కేటాయించిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతూ మాచర్ల నియోజకవర్గ రైతులతో భారీ టాక్టర్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ నెల 14న ఉదయం 10 గంటలకు రాయవరం జంక్షన్ నుంచి మాచర్ల వ్యవసాయ మార్కెట్ వరకు ఈ ట్రాక్టర్ ర్యాలీ జరుగుతోందని,ఆయన వివరించారు. కాబట్టి నియోజకవర్గంలోని రైతులు, ముఖ్యంగా మహిళా రైతులు, పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీకి ట్రాక్టర్లతో తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనంద రెడ్డి కోరారు.

## అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్...

**పాపన్నపేట--ప్రజా స్వేచ్ఛ**


అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు ఆదేశించారు.

క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శనివారం పాపన్నపేట మండలంలోని మిన్పూర్ 220/132,33/11 kv ససబ్ స్టేషన్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ



సందర్భంగా,,అక్కడ జరుగుతున్న విద్యుత్ సరఫరా మరియు నిర్వహణ ఏర్పాట్ల గురించి ఆరా తీశారు.విద్యుత్ సరఫరాకు సంబంధించిన పరికరాలు, నిర్వహణ ఏర్పాట్లు, భద్రతా చర్యలు మొదలైన వాటిని పరిశీలించారు.అంతేకాకుండా, సబ్ స్టేషన్ లోని సాంకేతిక పరికరాల పనితీరును పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు.సబ్ స్టేషన్ లోని సాంకేతిక సిబ్బందికి కొన్ని సలహాలు సూచనలు చేశారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి మొదటి బిల్లు అందజేసిన తూడి మేఘారెడ్డి ఎమ్మెల్యే




**వనపర్తిజిల్లా ప్రతినిధి-ప్రజా స్వేచ్ఛ**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని,ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు రాజేశ్వరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,ప్రభుత్వం తరపున మంజూరైన మొదటి ఇందిరమ్మ ఇంటి బిల్లు చెక్కును అందించారు.ఈ సందర్భంగా లబ్ధిదారు రాజేశ్వరి మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇల్లు మంజూరు చేయాలంటూ ఎన్నోసార్లు అధికారులు చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు ఇందిరమ్మ ఇంటి పట్టా సర్టిఫికెట్ను నాకు పిలిచి అందజేశారని సంతోషం వ్యక్తం చేశారు.ఇందిరమ్మ రాజ్యంలో నిజమైన నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఇల్లు నిర్మించుకుంటున్న తనకి మొదటి రూ,1 లక్ష బిల్లును,ఎమ్మెల్యేనే స్వయంగా వచ్చి అందజేయడం తనకెంతో ఆనందంగా ఉందని ఆమె ఎమ్మెల్యే మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.సాయి చరణ్ రెడ్డి,పిఎసిఎస్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి,జిల్లా దిశ కమిటీ మెంబర్ మూడవత్ రవి నాయక్,ఆగారం ప్రకాష్,మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, బాలకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మున్నూరు జయకర్,కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ యాదగిరి,క్యామ రాజు,శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.


## బండి రాజమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత



**ప్రజా స్వేచ్ఛ ఆలేరు ప్రతినిధి**
కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన బండి రాజమ్మ వారి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజమ్మ కొడుకు రాజు మరియు కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్ మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య బండి లక్ష్మయ్య బండి మల్లయ్య బొడ్డు నాగయ్య గవ్వల కిష్టయ్య గవ్వల యాదగిరి ఎం డి జేమ్ములు కాంగ్రెస్ పార్టీ నాయకులు దారా బాలస్వామి అచ్చిని బిక్షపతి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## టీటీడీ శ్రీ వేంకటేశ్వర వేదాంతం వర్ధిని సంస్కృత కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ సంస్కృత దినోత్సవం

– ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ సురేందర్ నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**కూకట్‌పల్లి, -ప్రజా స్వేచ్ఛ**
అంతర్జాతీయ సంస్కృత దినోత్సవం, హయగ్రీవ జయంతి, శ్రవణ నక్షత్రం రాఖీ పౌర్ణమి వేడుకలు ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ సురేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పండితుల వేద మంత్రాల నడుమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోదరీ, సోదరుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే పండుగ రక్షాబంధన్ అని, ప్రముఖుల నుంచి సామాన్యుల వరకు ఎంతో ఉత్సాహంగా పండుగను జరుపుకుంటారని సురేందర్ నాయక్ అన్నారు. దేశంలో 1969 నుండి సంస్కృత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని..ప్రతి సంవత్సరం శ్రావణ పూర్ణిమ రోజున సంస్కృత దినోత్సవాన్ని జరుపుకుంటారని డాక్టర్ సురేందర్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జంపన ప్రతాప్, జర్నలిస్టులు నాగరాజు, మహేందర్ నాయక్ పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి రాఖీ కట్టిన మాజీ ఎంపిటిసి



**రామన్నపేట -ప్రజా స్వేచ్ఛ**
హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అలాగే బోనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి రాఖీ కట్టిన మాజీ ఎంపీటీసీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం హర్షిని చంద్రశేఖర్ వారికి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు

## వైభవంగా ఉపాకర్మ కార్యక్రమం



**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి**
శ్రీ లక్ష్మీ గణపతి బ్రాహ్మణ సంఘం చందానగర్ శాఖ వారి ఆధ్వర్యంలో శ్రావణ మాస పౌర్ణమిని పురస్కరించుకుని ఉపాకర్మ కార్యక్రమాన్ని శనివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.చందానగర్ డివిజన్ పరిధిలోని సాయి కీర్తి ఎస్టేట్స్?? కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించినఈ వేదోక్త ఉపాకర్మ కార్యక్రమాన్ని 50 మంది వరకు హాజరయ్యారు. పది మంది నూతనంగా ఉపనయనం పూర్తి చేసుకున్న వటువులకు ముంజి విడుపు కార్యక్రమంతో పాటు మరో 40 మంది బ్రాహ్మణులు వేదోక్త ప్రకారంగా నూతన యజ్ఞోపవీతధారణను నిర్వహించారు. వేద పండితుడు, ఘనాపాటిహరి సీతారామ మూర్తి వేదమంత్రాలతో హోమం, పూర్ణాతి వంటి క్రియలతో ఈ ఉపాకర్మ క్రతువును శాస్త్రబద్ధంగాపూర్తి చేయించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వేద విజ్ఞానాన్ని , సంస్కృతీ సంప్రదాయాలను ముందు తరాలకు అందించేందుకు అందరూ కృషి చేయాలని, స్వీయ నియమ నిబంధనలను తూచా తప్పకుండా ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శ్యామలరావు, కార్యదర్శి శేషగిరిరావు, కోశాధికారి శశిభూషణ్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి


**ఆగస్టు 11న ఆత్మగౌరవ పాదయాత్రను విజయవంతం చేయాలి : ఎస్ కే చాంద్**




**ప్రజా స్వేచ్ఛ రామన్నపేట ప్రతినిధి**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు ఆగస్టు 11న వరంగల్ లో జరుగు పాదయాత్ర కార్యక్రమం విజయవంతం చేయాలని రామన్నపేట పట్టణ కేంద్రం లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ సమావేశం నిర్వహించి మాట్లాడారు ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం అదేవిధంగా ఉద్యమకారులకు 25 వేల పెన్షన్ తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆగస్టు 11న వరంగల్లో జరుగు ఆత్మ గౌరవ పాదయాత్రను పార్టీలకు అతీతంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకులు గంగాపురం యాదయ్య ఉపసర్పంచ్,బీసీ నాయకులు కోనూరు శ్రీనివాస్,నర్ర అండాలు,మండల అధ్యక్షులు నోముల శంకర్,బెడుద లింగస్వామి,పెండెం రవి,ఎండి లతీఫ్ బాయ్,అరిగే బాలయ్య, ఎండి జానీ,నర్ర రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

## రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**-మండల వ్యవసాయాధికారి అంజనీదేవి**



**యాదాద్రి -ప్రజా స్వేచ్ఛ**
నూతనంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని వలిగొండ మండల వ్యవసాయాధికారి అంజనీ దేవి తెలిపారు శనివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 05.2025 నాటికి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు 2025 -2026 సంవత్సరానికి రైతు బీమా పథకానికి నమోదు చేసుకోవాలని రైతులను కోరారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు ఉన్న రైతులు మాత్రమే అర్హులన్నారు రైతు బీమా దరఖాస్తు ఫారంతో పాటు రైతు పట్టాదారు పాసుపుస్తకం. జిరాక్స్ ఆధార్ కార్డు. నామిని ఆధార్ కార్డు జిరాక్స్ జతపరిచి వ్యవసాయ విస్తున్న అధికారులకు ఇవ్వాలని ఆమె తెలిపారు

## పండుగ రోజున బస్సుల కోసం పడిగాపులు

**హుస్నాబాద్, -ప్రజా స్వేచ్ఛ**
రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా చిగురుమామిడి మండలంలో ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు బస్సుల కోసం బస్టాండ్‌ల వద్ద బారులు తీరారు. వచ్చిన బస్సులు ఇప్పటికే ప్రయాణికులతో కిక్కిరిసిపోయిన నేపథ్యంలో, మరిన్ని బస్సుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రతి బస్సులో అధిక సంఖ్యలో ప్రయాణికులు తరలిపోతుండటంతో, సుదూర ప్రాంతాలకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పండుగ వేళ ప్రజల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## సోమాలమ్మ ఆలయంలో పంచామృత అభిషేకం

దుర్గా హోమం నిర్వహించిన భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వాహక రాష్ట్ర అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి






**ప్రజా స్వేచ్ఛ కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రతినిధి**
జగ్గంపేట హై స్కూల్ వద్ద గల సోమలమ్మ తల్లి అమ్మవారి ఆలయం లో శ్రావణ మాసం పౌర్ణమి సమయంలో అమ్మవారికి కుంకుమ పూజ పంచామృత అభిషేకం మండపరాధన,దుర్గా హోమం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించిన భారతీయ ధర్మ పరిషత్ కార్య నిర్వాహక రాష్ట్ర అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి దంపతులు,ఈ కార్యక్రమానికి, భారతీయ ధర్మ పరిషత్ కార్యవర్గం,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కరుణ కటాక్షాలు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు,నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ,శ్రీ సోమాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం జగ్గంపేట పై భాగంలో ఉంటూ జగ్గంపేట గ్రామదేవతల్లో పెద్ద అమ్మ గా ప్రజలను రక్షిస్తూ నారని,చాలా మహిమగల అమ్మవారిని కోరిన కోరికలు చిద్ధించే కల్పవల్లి సోమలమ్మ అమ్మవారు అని నాగేంద్ర చౌదరి తెలియజేశారు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో ఆలయ నిర్మాణం చేసుకుని వారి సలహాలు సూచనలు మేరకు గత ఎనిమిది సంవత్సరాలుగా అమ్మవారికి సేవ చేసుకుంటూ ఈ ఆలయానికి ధర్మకర్తగా నేను లలిత బాబు వ్యవహరిస్తూ అమ్మవారి సేవ చేసుకుంటున్నామని తెలియజేశారు.

## మండల యువత ఉపాధ్యక్షుడిగా పల్లెల సురేష్

-రెండోసారి అవకాశం కల్పించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**ప్రజా స్వేచ్ఛ జగ్గంపేట ప్రతినిధి**
గోకవరం మల్లవరం గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు పల్లెల సురేష్ కు గోకవరం మండలం టిడిపి యువత ఉపాధ్యక్షులుగా మరొక్కసారి అవకాశం దక్కింది. టిడిపి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనే నాయకులలో సురేష్ ముందు వరుసలో ఉండటంతో స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సురేష్ కు మరొకసారి అవకాశం కల్పించారు. యువత ఉపాధ్యక్షులుగా కొనసాగింపు పై సురేష్ మాట్లాడుతూ తనపై ఎమ్మెల్యే నెహ్రూ నాపై ఉంచి నమ్మకాని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పార్టీ క్యాడర్ ఎప్పటికి అప్పుడు సమన్వయ పరుస్తూ పార్టీకి మరింత నూతన ఉత్తేజాన్ని ఇస్తానన్నారు. జగ్గంపేట అభివృద్ధి జరగాలంటే అది ఒక జ్యోతుల నెహ్రూ ద్వారానే సాధ్యం అని అన్నారు.

## బిజినెస్

# మళ్లీ పెరిగిన బంగారం ధర..

బంగారం ధర మళ్లీ ఆల్‌టైమ్ గరిష్టానికి చేరువ అవుతోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడం బంగారం ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఆగస్టు 9న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 1, 03, 320కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 94, 710కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే బంగారం ధర స్వల్పంగా పెరిగింది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 03, 470కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 94, 860కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 03, 320కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 94, 710కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో



ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)**

హైదరాబాద్‌లో రూ. 1, 03, 320, రూ. 94, 710
విజయవాడలో రూ. 1, 03, 320, రూ. 94, 710
ఢిల్లీలో రూ. 1, 03, 470, రూ. 94, 860
ముంబైలో రూ. 1, 03, 320, రూ. 94, 710
వడోదరలో రూ. 1, 03, 370, రూ. 94, 760
కోల్‌కతాలో రూ. 1, 03, 320, రూ. 94, 710
చెన్నైలో రూ. 1, 03, 320, రూ. 94, 710
బెంగళూరులో రూ. 1, 03, 320, రూ. 94, 710
కేరళలో రూ. 1, 03, 320, రూ. 94, 710
పుణెలో రూ. 1, 03, 320, రూ. 94, 710

**ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)**

హైదరాబాద్‌లో రూ. 1, 26, 900
విజయవాడలో రూ. 1, 26, 900
ఢిల్లీలో రూ. 1, 16, 900
చెన్నైలో రూ. 1, 26, 900
కోల్‌కతాలో రూ. 1, 16, 900
కేరళలో రూ. 1, 26, 900
ముంబైలో రూ. 1, 16, 900
బెంగళూరులో రూ. 1, 16, 900
వడోదరలో రూ. 1, 16, 900
అహ్మదాబాద్‌లో రూ. 1, 16, 900

# ఎస్బీఐ క్యూ1 లాభం రూ.21,201 కోట్లు




**ముంబై, ఆగస్టు 9**

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో రూ.21,201 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని సాధించింది. గతంతో పోల్చితే ఇది 9.71 శాతం ఎక్కువని శుక్రవారం బ్యాంక్ ప్రకటించింది. ట్రెజరీ, ఫారెక్స్ ఆదాయాలు పెరగడమే ఇందుకు కారణంగా పేర్కొన్నది.కాగా, స్టాండలోన్ నికర లాభం రూ.19,160 కోట్లుగా ఉన్నది. ఇదిలావుంటే తొలి త్రైమాసికంలో దేశంలోని 12 ప్రభుత్వ రంగ బ్యాంకుల లాభాలు కలిపితే రూ.44,218 కోట్లకు చేరాయి. నిరుడుతో చూస్తే ఇది 11 శాతం అధికం. ఇందులో ఒక్క ఎస్బీఐ వాటానే సగానికి చేరువగా ఉండటం విశేషం

# టారిఫ్‌లతో భారత్‌కు తిప్పలే.

## ఈ సారి జీడీపీ 6 శాతమే : మూడీస్

**న్యూఢిల్లీ, ఆగస్టు 9**


దేశ జీడీపీ వృద్ధిరేటు ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) 6 శాతానికే పరిమితం కావచ్చని ప్రముఖ గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ శుక్రవారం అంచనా వేసింది. అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై 50 శాతం సుంకాలు అమలైతే భారత ఆర్థిక వృద్ధిరేటు 30 బేసిస్ పాయింట్లు (0.3 శాతం) పడిపోయే ప్రమాదం ఉందన్నది. ఇదిలావుంటే వచ్చే ఏడాది ప్రపంచ వాణిజ్యం ట్రంప్ టారిఫ్‌లతో ప్రభావితం కాగలదని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటీవో) హెచ్చరించింది. ట్రేడ్ గ్రోత్ అంచనా మునుపు వేసినట్టుగా 2.5 శాతంగా ఉండదని, 1.8 శాతానికే పరిమితం కాగలదన్నది. అయితే ఈ ఏడాది వాణిజ్య వృద్ధి 0.9 శాతంగా ఉండొచ్చని పేర్కొన్నది. సుంకాల భయంతో ఆయా దేశాలు పెద్ద ఎత్తున దిగుమతులకు దిగుతుండటమే ఈ వృద్ధికి కారణమని




చెప్పుకొచ్చింది.మరోవైపు అమెరికాతోపాటు మరికొన్ని దేశాలతో వాణిజ్య ఒప్పందాలకు చర్చలు జరుపుతున్నామని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కాగా, టారిఫ్ నిర్ణయాలు విఫలమయ్యాయని ట్రంప్‌కు వచ్చే 6-9 నెలల్లో అవగతమవుతుందని ప్రధాన మంత్రి ఆర్థిక సలహాదారు మండలి సభ్యుడు నీల్‌కాంత్ మిశ్రా అన్నారు. ఇక అమెరికాతో వాణిజ్య ఒప్పందం సందర్భంగా భారత్ ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకావద్దని నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ సూచించారు.

# బుమ్రా కాదు సిరాజే 'అత్యుత్తమ బౌలర్'..కారణమిదే!

భారత జట్టులో బెస్టు బౌలర్ ఎవరు?.. ఈ ప్రశ్న చిన్నపిల్లాడిని అడిగినా ఇంకెవరు జస్ప్రీత్ బుమ్రా అని ఠక్కున చెప్పేస్తారు. కానీ, ఇకపై ఈ సమాధానం మారనుంది. అవును.. టీమిండియా అత్యుత్తమ పేసర్ ఎవరు? అనడితే.. మహ్మద్ సిరాజ్ అని చెప్పే రోజులు రాబోతున్నాయి. ఒకప్పుడు సపోర్టు బౌలర్ అనిపించుకున్న అతడు ప్రధాన బౌలర్ అనే స్థాయికి ఎదిగాడు. పర్యటనలో వర్క్‌లోడ్ కారణంగా బుమ్రా మూడు మ్యాచ్‌లకే పరిమితం కాగా.. ఏమాత్రం విశ్రాంతి కోరకుండా ఐదుకు ఐదు టెస్టులు ఆడాడీ పేస్ గన్. అందుకే ఈ హైదరాబాదీనే భారత బౌలింగ్ దళపతి అని పలువరు దిగ్గజాలు ముక్తకంఠంతో చెబుతున్నారు. పాకిస్థాన్ వెటరన్ వసీం అక్రమ్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు.క్రికెట్‌లో ఒక్క సిరీస్ చాలు శిఖరాలు చేరుకోవడానికి. గొప్ప ప్రదర్శన చేశారంటే యావత్ ప్రపంచం జేజేలు పలుకుతుంది. ఇంగ్లండ్ పర్యటనలో ఇరగదీసిన భారత పేసర్



మహ్మద్ సిరాజ్ ఇప్పుడు ప్రశంసల జల్లులో తడిసి మురిసిపోతున్నాడు. ఓవల్ టెస్టుతో హీరో మహ్మద్ సిరాజ్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది క్రికెట్ అయ్యాడు. మాజీ పేసర్లు, దిగ్గజ ప్లేయర్లు ఎవరి నోట విన్నా సిరాజ్ చాలా గొప్ప బౌలర్ అనే మాటలే వినిపిస్తున్నాయి. వసీం అక్రమ్ కూడా భారత జట్టు అత్యుత్తమ బౌలర్ బుమ్రా కాదని.. మాయా భాయ్‌కే ఓటేశాడు.నేను క్రికెట్ మ్యాచ్‌లు అరుదుగా చూస్తాను. కానీ, ఓవల్ టెస్టులో ఐదోరోజు రెప్పవాల్చకుండా చూశా. సిరాజ్ ఆకలితో ఉన్న సింహంలా కనిపించాడు. జట్టును గెలిపించేందుకు అతడు గొప్ప ప్రదర్శన చేశాడు. ఐదు మ్యాచుల్లో 186 ఓవర్లు వేయడం మామూలు విషయం కాదు. వెయ్యికి పైగా బంతులు వేసినా.. ఓవ్‌లో ఐదో రోజు కూడా ఉత్సాహంగా బంతి అందుకున్నాడు సిరాజ్. ఇకపై అతడు సపోర్ట్ బౌలర్ కాదు. ముందుండి పేస్ దళాన్ని నడిపించే నాయకుడు.నాలుగో రోజు హ్యారీ బ్రూక్ క్యాచ్ వదిలేసినా సరే మియా భాయ్ నమ్మకాన్ని కోల్పోలేదు. ఒక యోధుడి లక్షణమది. నాకు ఓవల్ టెస్టు చూశాక టెస్టు క్రికెట్‌కు ఇప్పట్లో ఢోకా లేదనిపించింది' అని పాక్ లెజెండ్ వెల్లడించాడు. అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో నిప్పులు చెరిగిన సిరాజ్ 23 వికెట్లతో సత్తా చాటాడు. ఓవల్ టెస్టులో అసాధారణ ప్రదర్శనతో జట్టు సిరీస్ సమం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. ఇకపై జరుగోయే టెస్టు సిరీస్‌లో బుమ్రా ఆడకున్నా సిరాజ్ ఉన్నాడనే నమ్మకాన్ని కెప్టెన్ గిల్, హెడ్‌కోచ్ గంభీర్‌లకు కలిగించాడీ పేస్ గన్.

# పంజా విసిరిన కివీస్.. టెస్టు సిరీస్‌లో జింబాబ్వే వైట్‌వాష్..!

సుదీర్ఘ ఫార్మాట్‌లో న్యూజిలాండ్ భారీ విజయాన్ని నమోదు చేసింది. రెండో టెస్టులో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన కివీస్ ఆతిథ్య జింబాబ్వే ను వణికిస్తూ ఇన్నింగ్స్ 369 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. బ్యాటర్ల వైఫల్యంతో తొలి ఇన్నింగ్స్‌లో 125కే కుప్పకూలిన ఆతిథ్య జట్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ అంతకంటే తక్కువకే చతికిపడింది. రచిన్(165), కాన్వే (153), నికోల్స్(150) శతకాల మోతతో కుదేలైన జింబాబ్వేను కుర్ర స్పిన్నర్ జకరీ ఫౌల్క్(5-37) గట్టి దెబ్బకొట్టాడు. పేసర్ మ్యాట్ హెన్రీ (2-16) సైతం ఓ చేయి వేయడంతో శాంట్నర్ సేన జింబాబ్వేను వైట్‌వాష్ చేసింది.ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో న్యూజిలాండ్ జోరు కొనసాగుతోంది. తొలి టెస్టులో భారీ తేడాతో గెలుపొందిన కివీస్ రెండో మ్యాచ్‌లోనూ తిరుగులేని




ఆటతో జింబాబ్వేను ఓడించింది. క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో న్యూజిలాండ్ బ్యాటర్లు సెంచరీతో విరుచుకుపడితే.. బౌలర్లు వికెట్ల పండుగతో ఆతిథ్య జట్టుకు ఘోరమైన పరాజయాన్ని అందించారు.మ్యాట్ హెన్రీ(5-40) విజృంభణతో తొలుత జింబాబ్వేను 125కే కట్టడి చేసిన కివీస్.. తొలి ఇన్నింగ్స్‌లో కొండంత స్కోర్ చేసింది. ఓపెనర్ డెవాన్ కాన్వే(153 ), హెన్రీ నికోలస్ (150), రచిన్ రవీంద్ర(165)లు సెంచరీలతో కదం తొక్కగా.. విల్ యంగ్(74) అర్ధ శతకంతో రాణించాడు. దాంతో, తొలి ఇన్నింగ్స్‌ను 601-3 వద్ద డిక్లేర్ చేసిన కివీస్.. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లోనూ ప్రత్యర్థి భరతం పట్టింది.తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లతో జింబాబ్వే పతనాన్ని శాసించిన హెన్రీ రెండో ఇన్నింగ్స్‌లోనూ తన పేస్ పవర్ చూపిస్తూ ఆదిలోనే రెండు వికెట్లు పడగొట్టాడు. ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్ (0), బ్రెండన్ టేలర్(7)లను ఔట్ చేశాడు. ఆ తర్వాత కుర్రాడు జకరీ ఫౌల్కెస్ (5-37) బంతిని గింగిరాలు తిప్పుడూ జింబాబ్వే బ్యాటర్లను క్రీజులో నిలువనీయలేదు. అతడి స్పిన్‌కు బదులివ్వలేక మిడిలార్డర్ కుప్పకూలగా.. నిక్ వెల్చ్(47 నాటౌట్) మత్రం కాసేపు పోరాడాడు. కానీ, సహచరులు ఇలా వచ్చి అలా వెళ్లడంతో జింబాబ్వే తమ టెస్టు చరిత్రలో దారుణ ఓటమిని మూటగట్టుకుంది.

## స్పోర్ట్స్

# ఆకాశ్‌దీప్‌ను నిషేధించాలి..

## బెన్ డకెట్ కోచ్ డిమాండ్..! ఇంతకీ వివాదం ఏంటంటే..?





భారత్-ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ ముగిసింది. కానీ, చివరి టెస్ట్ వివాదం ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. సిరీస్ 2-2 తేడాతో డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ సమయంలో మైదానంలో ఆటగాళ్ల మధ్య చాలా విభేదాలు కనిపించాయి. అయితే, కెన్నింగ్టన్ ఓవల్‌లో జరిగిన ఐదవ మ్యాచ్‌లో జరిగిన ఘటనపై ఇంకా చర్చ సాగుతూనే ఉన్నది. ఇది టీమిండియా బౌలర్ ఆకాశ్ దీప్‌కు సంబంధించింది. అయితే, ఇందులో ఫాస్ట్ బౌలర్ తప్పేం లేకపోయినా ఇంగ్లిష్ ప్లేయర్ బెన్ డకెట్ కోచ్ ఆకాశ్ దీప్‌ను నిషేధించాలని డిమాండ్ చేస్తున్నాడు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో డకెట్‌ను ఆకాశ్ దీప్ అవుట్ చేశాడు. ఆ తర్వాత పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో ఆకాశ్ దీప్ డకెట్ భుజంపై చేసి వేసి మాట్లాడడం కనిపించింది. ఈ సమయంలో ఆకాశ్ దీప్ నవ్వుతూ ఏదో చెప్పాడు. ఇద్దరూ మంచి స్నేహితుల్లా కనిపించారు. ఈ సిరీస్‌లో డకెట్‌ను ఆకాశ్‌దీప్ పలుసార్లు అవుట్ చేశాడు.పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో డకెట్ వద్దకు చేరుకోవడంతో కేఎల్ రాహుల్ ఆకాశ్ను దూరం తీసుకువెళ్లాడు. సిరీస్ ముగిసిపోయినా ఇందుకు సంబంధించి వివాదం కొనసాగుతున్నది. పలువురు క్రికెట్ పండితులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆకాశ్‌దీప్ అలా చేసి ఉండకూడదని పేర్కొంటున్నారు. అయితే, బ్యాట్స్‌మెన్ అవుట్ అయినప్పుడు చాలా కోపంగా ఉంటారని పేర్కొంటున్నారు. ఆకాశ్‌పై ఐసీసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాజాగా డకెట్ వ్యక్తిగత కోచ్ జేమ్స్ నాట్ మాత్రం కొన్ని మ్యాచుల నుంచి నిషేధించాలని టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐసీసీని డిమాండ్ చేశారు. ఇదంతా సిరీస్‌లో భాగమైనా.. యువ ఆటగాళ్లు ఇలాంటి వాటి నుంచి ప్రేరణ పొందకుండా ఉండేందుకు ఆకాశ్‌దీప్‌పై నిషేధం విధించాలని.. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదన్నారు. ఈ సిరీస్‌లో డకెట్ 51.33 సగటుతో 462 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 82.94గా ఉన్నది. డకెట్ చాలా ప్రశాంతమైన బ్యాట్స్‌మెన్ అని.. చాలాపోటీతత్వం అతనిలో ఉందని నాట్ తెలిపారు.

# ఆఫర్స్ కోసం అమ్మాడి ఆరాటం..

## హద్దులు చెరిపేసిన బేబమ్మ.. గ్లామర్ ఫోజులతో ఆగమాగం..

ఉప్పెన సినిమాతో మెగాస్టార్ మనసు దోచిన ఈ బ్యూటీ.. చిరు ఆన్ స్టేజ్ చెప్పినట్టు.. ఇండస్ట్రీలో ఎక్కడికో వెళ్లిపోతుందని అందరూ అనుకున్నారు. కానీ చివరికి ఎక్కడికీ పోకుండా సినిమా అవకాశాలే లేకుండా.. మిగిలిపోయారు. వరుస ఫ్లాప్‌లతో సతమతమవుతూ.. మేకర్స్ వైపు అవకాశం కోసం ఆశగా చూసే వరకు పరిస్థితి తెచ్చుకున్నారు. అయితే ఇలాంటి ఈ సిట్యువేషన్‌లో.. కృతి షెట్టి ఓ ఫోటో షూట్‌తో కాస్త బోల్డ్ గా కనిపించారు. తాను హద్దులు దాటేందుకు రెడీ అన్నట్టుగా మేకర్స్ కు హింట్ ఇచ్చారు. ఆ ఫోటోలతో నెట్టింట కూడా తెగ వైరల్ అవుతున్నారు. కానీ అవే ఫోటోలతో మేకర్స్ మైండ్‌లో రిజిస్టర్ అయ్యారా? లేదా అనేది ఇక్కడ పాయింట్. పాన్ ఇండియా సినిమాలు.. మార్కెట్ అంచనాలు.. ప్రేక్షకుల నాడీని పట్టుకోడాలు.. ఓ సినిమా తెరకెక్కించేందుకు.. ఆ సినిమాలో ఆర్టిస్టులను క్యాస్ట్ చేసేందుకు... ఇలాంటి అంశాలనుపట్టుకునే మేకర్స్ ఇప్పుడు ఈమె బోల్డ్ ఫోటోలను చూసి ఛాన్స్ ఇస్తారా? లేక టూ లేట్ అంటూ.. లైట్ తీసుకుంటారా? అనేది ఇక్కడ పాయింట్. అయితే మేకర్స్ పాయింట్ ఆఫ్ వ్యూను పక్కక పెడితే.. ఇప్పుడు అందాలు ఆరబోసి ఏం లాభం అనేది నెటిజన్స్ కామెంట్. ప్రస్తుతం సోషల్ మీడియా ఖాతాలలో గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది ఈ వయ్యారి. ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ చూసి షాకవుతున్నారు నెటిజన్స్. ప్రస్తుతం కృతికి తెలుగులో ఒక్క సినిమా ఛాన్స్ రావడం లేదు. కానీ తమిళం, మలయాళంలో మాత్రమే ఈ అమ్మడు అవకాశాలు అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంటుంది. మరోవైపు నెట్టింట గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది.







# ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చిన పెద్ది..

## కారణం స్పెషల్ సాంగ్‌లో ఆ స్టార్ హీరోయిన్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తాజా చిత్రం పెద్ది. ఈ చిత్రంపై భారీ అంచనాలే ఉన్నాయి. రామ్ చరణ్ చివరిగా శంకర్ దర్శకత్వంలో వచ్చిన గేమ్ ఛేంజర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచిన ఈ సినిమా తర్వాత చరణ్ అభిమానులు అతడి నుంచి ఓ మాస్ పాన్-ఇండియా హిట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఉప్పెన సినిమాతో సంచలనం రేపిన దర్శకుడు బుచ్చిబాబు సానా తో కలిసి కొత్త సినిమా ప్రకటించాడు చెర్రీ. తన మొదటి సినిమాతోనే రూ.100 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి పేరు తెచ్చుకున్న బుచ్చిబాబు, ఈసారి రామ్ చరణ్‌తో భారీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాకు పెద్ది అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను ఖరారు చేశారు. రీసెంట్‌గా విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తోంది. షూటింగ్ జెట్ స్పీడ్‌తో జరుగుతుండగా, ఈ సినిమాపై పలు ఆసక్తికర రూమర్లు ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ సినిమాలో ఓ మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నారని, అందులో చరణ్‌కు జతగా ఓ స్టార్ హీరోయిన్‌ను తీసుకున్నారన్న వార్త వైరల్ అవుతోంది. అయితే ఆమె ఎవరనేది అధికారికంగా ప్రకటించనప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం గట్టిగా వినిపిస్తున్న పేరు సమంత. “పుష్ప”లో “ఉ అంటావా మామ” అంటూ అదిరిపోయే డాన్స్ చేసి జనాన్ని ఊపేసిన సమంత ఇప్పుడు చరణ్ పక్కన స్టెప్పులు వేయనున్నట్లు ఇండస్ట్రీ టాక్. బాలీవుడ్ నుంచి హీరోయిన్ కాబోలు అని కొందరు అనుకుంటున్నప్పటికీ, టాలీవుడ్ నుండి సమంతే దాదాపుగా కన్ఫర్మ్ అంటున్నారు ఫ్యాన్స్. సమంత, రామ్ చరణ్ కాంబోలో వచ్చిన రంగస్థలం ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇంతకీ ఈ స్పెషల్ సాంగ్‌కి సంగీతం అందించేది ఎవరో తెలుసా? మ్యూజిక్ మాస్ట్రో ఏ.ఆర్. రెహమాన్‌ఈ పాటను ఉత్తరాంధ్ర ఫోక్ స్టైల్ లో చిత్రీకరించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఏదైమైనా చరణ్- సమంత కాంబినేషన్ మళ్లీ స్క్రీన్ పై కనిపించనుందా? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.


# రవితేజ ‘మాస్ జాతర’ టీజర్ వచ్చేది అప్పుడే.!




మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం ‘మాస్ జాతర’. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. నేడు రాఖీ పండుగా సందర్భంగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ టీజర్‌ను ఆగష్టు 11న ఉదయం 11.08 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.

# మహేశ్ బాబు బర్త్‌డే స్పెషల్..

## SSMB 29 నుంచి బిగ్ అప్‌డేట్



సూపర్‌స్టార్ మహేశ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అప్‌డేట్ రానే వచ్చింది. దిగ్గజ దర్శకుడు రాజమౌళి - మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న సినిమాకు సంబంధించిన బిగ్ అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు రాజమౌళి. నేడు మహేశ్ బాబు బర్త్‌డే సందర్భంగా SSMB 29 ప్రాజెక్ట్ నుంచి అప్‌డేట్‌ను పంచుకున్నాడు. ఈ ఏడాది నవంబర్‌లో చప్రపంచ యాత్రికుడు ని రివీల్ చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఈ సందర్భంగా ఒక పోస్టర్‌లో పంచుకున్నాడు. ఈ పోస్టర్‌లో మహేశ్ బాబు మొహం కనిపించకుండా శివుడి త్రిశులం, నందితో ఉన్న లాకేట్‌ను ధరించి కనిపిస్తుంది. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి(SS Rajamouli), సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. SSMB 29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ - రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ చిత్రంలో ప్రియంకా చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు టాక్.



# బ్లాక్ డ్రెస్‌లో అదిరిపోయిన ప్రగ్యా..

## మతిపొగొడుతున్న ఫొటోస్!

అందాల ముద్దుగుమ్మ ప్రగ్యాజైస్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. మిర్చీ లాంటి కుర్రాడు సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు మొదటి సినిమాతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. కానీ ఈ మూవీ హిట్ అవ్వకపోవడం, ఈ బ్యూటికి ఊహించిన రేంజ్‌లో ఫేమ్ సంపాదించుకోలేకపోయింది. కానీ తర్వాత ప్రగ్యా, వరుణ్ తేజ హీరోగా నటించిన కంచె సినిమాలో నటించి మంచి మార్కులు కొట్టేసింది. దీంతో ఈ బ్యూటీకి వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో వచ్చిన ప్రతి ఆఫర్ అందుకుంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది. కంచె సినిమా తర్వాత, ఓం నమో వెంకటేశాయ, గుంటూరోడు, నక్షత్రం, జయజానకీ నాయక, ఆచారి అమెరికా యాత్ర, సైరా వంటి చాలా సినిమాల్లో నటించింది. ఈ సినిమా తర్వాత ఈ బ్యూటీ, నందమూరి బాలకృష్ణ సరసన అఖండ మూవీలో నటించింది. ఈ మూవీతో మొదటి సారి బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అంతే కాకుండా ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు గ్లామర్‌కు మంచి మార్కులు పడ్డాయి. దీంతో యూత్‌లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది ఈ చిన్నది. అంతే కాకుండా తర్వాత కూడా మరోసారి బాలయ్యతో జోడి కట్టి డాకు మహారాజ్‌తో మరో బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకుంది. ఈ అమ్మడు రెండు సినిమాలతో వరసగా హిట్స్ అందుకున్నప్పటికీ, ఆశించిన రేంజ్‌లో అవకాశాలు మాత్రం తలుపు తట్టడం లేదు. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తన గ్లామర్‌తో మతి పొగొడుతుంది. బ్లాక్ కలర్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటో నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492